# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 328 | పేజీలు: 6 | వెల: రూ.4/- | శనివారం 5 జూలై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్

### అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి

హైదరాబాద్, జులై 4 (నమస్తే ఉదయం)

ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్‌లో అరవింద్‌ను మూడు గంటలపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. 2018-2019లో జరిగిన బ్యాంక్ స్కామ్‌లో ఈడీ విచారణను కొనసాగిస్తోంది. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని భావించిన ఈడీ.. ఈసీఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణను చేపట్టింది. గతంలో బ్యాంక్‌కు సంబంధించి అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతోంది. ఇప్పటికే అల్లు అరవింద్‌ను విచారించిన అధికారులు.. బ్యాంక్ లావాదేవీలు, ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు

# రైతుల ఖాతాల్లో జమ



- ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత మాదే
- ఢిల్లీలో ఉండే మోడీ అయినా... గల్లీలో ఉండే కేడీ అయినా చర్చకు సిద్ధం
- ఎల్బీ స్టేడియం సామాజిక సదస్సులో సీఎం రేవంత్

హైదరాబాద్, జులై 4 (నమస్తే ఉదయం)

ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణమాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది కాదని నిరూపించ గలరా అని సవాల్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. రైతుల కోసం 18 నెలల్లో రూ.1.04లక్షల కోట్లు ఖర్చు చేశాం. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనని గత సీఎం చెప్పారు.. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో.. ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం. చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి.. ఇలా ఎవరొచ్చినా సరే. కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా.. పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మేపుతూనే బతకాలా?కేసీఆర్, మోదీకి సవాల్ విసురుతున్నా. లెక్క కావాలంటే చెప్పండి.. అందర్నీ తీసుకొచ్చి స్టేడియంలో నిలబెట్టి లెక్కవేయిస్తా. 60వేలకు ఒక్కరు తక్కువ వచ్చినా ..మిగతా 2లో



## విదేశాలు చుట్టే మోడీకి..

# మణిపూర్ వెళ్లే తీరిక లేదు

- అబద్ధాల ప్రచారంలో మోడీ సిద్ధహస్తుడు
- కేంద్రంలో అధికారంలోకి వస్తాం..దేశాన్ని రక్షిస్తాం
- తెలంగాణకు 11 ఏళ్లలో చేసింది శూన్యం
- కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో ఖర్గే విమర్శలు

హైదరాబాద్, జులై 4 (నమస్తే ఉదయం)

: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. దేశరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు. విదేశాలు తిరుగుతున్న మోడీ, మణిపూర్‌కు మాత్రం ఇప్పటి వరకు వెళ్లలేదని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ ..మిగతా 2లో



### ప్రధాని మోదీకి ట్రినిడాడ్ అండ్ టొబాగో అత్యున్నత పురస్కారం

న్యూఢిల్లీ, జులై 4 (నమస్తే ఉదయం)

ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గౌరవం దక్కింది. ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి, ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. శుక్రవారం పోర్ట్ ఆఫ్ స్పెయిలోని అధ్యక్ష భవనంలో జరిగి కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షురాలు క్రిస్టైన్ కార్లా కంగాలో చేతుల మీదుగా ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో పురస్కారాన్ని ప్రదానం చేశారు. అంతేకాకుండా ఈ అవార్డును అందుకున్న తొలి విదేశీ నాయకుడిగా ప్రధాని మోదీ నిలిచారు. అనంతరం పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. 140 కోట్ల మంది భారతీయుల తరఫున తాను ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్నట్లు ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశ అత్యున్నత జాతీయ పురస్కారాన్ని అందజేసినందుకు ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రజలకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం ఇరుదేశాల మధ్య శాశ్వత స్నేహ సంబంధాలకు ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. 180 ఏళ్ల క్రితం నుంచి భారత్, ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాల మధ్య సంబంధాలు ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఇక్కడ స్థిరపడిన భారతీయులే అందుకు నిదర్శనమని అన్నారు. ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ట్రినిడాడ్ అండ్ టోబాగో పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడారు. గ్లోబల్ సౌత్ పట్ల భారత్ నిబద్ధతను పునరుద్ఘాటించారు. భారత్ అభివృద్ధిని ఇతరుల పట్ల బాధ్యతగా చూస్తుందని అన్నారు.



2

## హిమాచల్‌లో వరద బీభత్సం

భారీ వర్షాలకు 63మంది.. మృతి..పలువురు గల్లంతు

## రూటు మార్చిన డ్రాగన్

### మూడో బిడ్డను కంటే రూ.12 లక్షలు!

- పిల్లల్ని కనే దంపతులకు లక్షల్లో నగదు ప్రోత్సాహకాలు
- నగదుతో పాటు గృహ సబ్సిడీ, ఉచిత వైద్యం, ఇతర ప్రయోజనాలు
- దశాబ్దాలుగా జననాల రేటు భారీగా పడిపోవడమే కారణం
- జనాభా సంక్షోభంతో చైనా ప్రభుత్వం తీవ్ర చర్యలు



2

## అల్లూరి పుట్టిన గ్రామాన్ని

# పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి



- హనుమంతుడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్'
- అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది: రాజ్‌నాథ్ సింగ్
- అల్లూరి జయంతి వేడుకల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్
- పాకిస్థాన్‌కు, ప్రపంచానికి మన బలమేంటో తెలిసిందన్న కేంద్ర మంత్రి

హైదరాబాద్, జులై 4 (నమస్తే ఉదయం)

హనుమంతుడి స్ఫూర్తితోనే పాకిస్థాన్‌పై 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్‌తో పాటు యావత్ ప్రపంచానికి భారత్ బలమేంటో స్పష్టంగా చూపించామని ఆయన అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మేము పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం తప్ప, అక్కడి సాధారణ పౌరులను కాదు" అని స్పష్టం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను ..మిగతా 2లో

## జూరాలకు కొనసాగుతున్న వరద

- 1.15,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో
- 14 గేట్లు ఎత్తివేత
- కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 4(నమస్తే ఉదయం)

ఎగువ ప్రాంతంలోని మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణానది పరీవాహక ప్రధాన జలాశయాలు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని జలకళను సంతరించుకున్నాయి. శుక్రవారం ఆల్మట్టి జలాశయం పూర్తిస్థాయి మట్టం 129.72 టీఎంసీలకు గాను 90.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుండి 94,767 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా అంతే మొత్తంలో దిగువకు 1,00,670 క్యూసెక్కులను ..మిగతా 4లో

# కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు
# రైతుల ఖాతాల్లో జమ

**మొదటి పేజీ తరువాయి...**

కాళ్లు మొక్కి తప్పుకొంటా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ,



పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని.. మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని.. దాని కంటే ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యతని చెప్పారు. 'కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని.. ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు అన్నారు. కానీ.. పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాటిచ్చారు. హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం. కష్టాలు, ఒడిదొడుకులు వచ్చాయి.. అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతోపాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో మాజీ సీఎం
# రోశయ్య విగ్రహం

**లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే**

**హైదరాబాద్, జూలై 4 (నమస్తే ఉదయం)**

నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్...
# ముగ్గురితో యుద్ధం

**ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు**

**పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం**

**భారత్ బలగాల సమిష్టి విజయం ఇది**

**డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్**

**న్యూఢిల్లీ,జులై 4 (నమస్తే ఉదయం):**

ఆపరేషన్ సిందూర్ సమయంలో ఒకేసారి మేడు దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చిందని భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశంపై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌ను చైనా ఎప్పటికప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్‌కు ఒక సరిహద్దు.. ఇద్దరు శుత్రువులు ఉన్నారన్నారు. కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్‌వేర్‌లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్‌పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ సైతం అదే తరహాలో సహాయం చేసిందన్నారు. ఈ యుద్ధంలో టర్కీ పైలట్లు నేరుగా పాల్గొన్నారని వివరించారు. పాక్, చైనాను ఎదుర్కొవడానికి బలమైన వాయు రక్షణ వ్యవస్థ ఉండాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాద స్థావరాలను గుర్తించి.. వాటిని ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత సైనిక బలగాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్ వల్ల కొన్ని పాఠాలను సైతం నేర్చుకున్నామని చెప్పారు. మానవ మేథస్సుతోపాటు సాంకేతిక ద్వారా లెక్కలేనంత సమాచారాన్ని సేకరించి.. ఈ దాడులు నిర్వహించామని లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ వివరించారు. గతంలో మాత్రం ఇలా సమాచారాన్ని సేకరించడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న మాట మాత్రం వాస్తవమన్నారు. అయితే పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 21 లక్ష్యాలను గుర్తించి.. వాటిలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. అందుకు చివరి రోజు.. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. త్రివిధ దళాలు ఐక్యత కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. ఎప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ లష్కరే తోయిబాకు చెందిన ది రిసిస్టెన్స్ ఫ్రెంట్ ప్రకటించింది. దీంతో ఈ ఘటనకు కర్త, కర్మ, క్రియా అంతా పాకిస్థాన్ అని భారత్ నమ్మింది. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు

తీసుకుంది. అదే సమయంలో పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఇక పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఆ క్రమంలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసి.. 100 మందికి పైగా ఉగ్రవాదులును హతమార్చిన సంగతి తెలిసిందే.

## అల్లూరి పుట్టిన గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి...**

రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు.

"భారతదేశం కోసం అల్లూరి వంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది. అడవి నుంచి విప్లవ జ్వాలను రగిలించి, గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధీశాలి ఆయన" అని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం అల్లూరి వీరోచితంగా పోరాడారని అన్నారు.

"బానిసత్వంతో కాకుండా ఆత్మాభిమానంతో బతకాలని అల్లూరి జీవితం మనకు నేర్పుతుంది" అని పేర్కొన్నారు. ఆయన జన్మించిన గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ సేవా సమితి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్), భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.



## హిమాచల్‌లో వరద బీభత్సం

**సిమ్లా,జులై4 (నమస్తే ఉదయం):**

హిమాచల్‌ప్రదేశ్‌పై జలఖడ్గం విరుచుకుపడింది. గత కొద్ది రోజులుగా ప్రకృతి ప్రకోపం చల్లారడం లేదు. ఓ వైపు కుండపోత వర్షాలు.. ఇంకోవైపు కొండచరియలు విరిగిపడడంతో భారీగా ప్రాణ, ఆస్తి జరిగింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు భయాందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక డజన్ల కొద్దీ గల్లంతయ్యారు. వారి వివరాలు తెలియడం లేదు. గత కొద్ది రోజులుగా హిమాచల్‌ప్రదేశ్‌లో నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు కారణంగా మేఘాలు రాష్ట్రాన్ని కమ్ముకున్నాయి. అంతేకాకుండా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఇంకోవైపు భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. పదుల కొద్దీ గల్లంతయ్యారు. మరోవైపు అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. ఇక జూలై 7 వరకు అన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రూ.400 కోట్ల విలువైన ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం తెలిపింది. మండి జిల్లాలో సహాయ, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. రుతుపవనాలు జూన్ 20న హిమాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా విధ్వంసం సృష్టించాయి. తాజా సమాచారం ప్రకారం మండి జిల్లాలో 40 మంది మరణించగా, కాంగ్రాలో 13 మంది, చంబాలో ఆరుగురు, సిమ్లాలో ఐదుగురు మరణించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇక వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. 14 వంతెనలు కొట్టుకుపోయాయి. 300 పశువులు చనిపోయాయి. ఇక విద్యుత్ సబ్‌స్టేషన్లు దెబ్బతినడంతో వేలాది మంది ప్రజలు అంధకారంలో మగ్గుతున్నారు. నీరు, ఆహారం కొరత కూడా ఏర్పడింది.

# రూటు మార్చిన డ్రాగన్

**మొదటి పేజీ తరువాయి...**

తీవ్రమవుతున్న జనాభా సంక్షోభాన్ని అధిగమించేందుకు చైనా ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో భారీ నగదు ప్రోత్సాహకాలను ప్రకటిస్తోంది. పిల్లల్ని కనే జంటలకు లక్షల్లో నగదు బహుమతులు అందిస్తూ ఆకర్షిస్తోంది. దేశవ్యాప్తంగా ఈ తరహా పథకాలను అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చైనాలోని పలు నగరాల్లో స్థానిక ప్రభుత్వాలు ఈ పథకాలను అమలు చేస్తున్నాయి. ఇన్నర్ మంగోలియాలోని హొహోట్ నగరంలో మూడో బిడ్డకు జన్మనిస్తే ఏకంగా లక్ష యువాన్లు (సుమారు రూ.12 లక్షలు) అందిస్తున్నారు. ఈ మొత్తాన్ని పదేళ్లపాటు విడతలవారీగా చెల్లిస్తారు. అదే రెండో బిడ్డకు 50 వేల యువాన్లు, మొదటి బిడ్డకు 10 వేల యువాన్లు ఇస్తున్నారు. వీటితో పాటు ఉచిత వైద్య పరీక్షలు, ఏడాది పాటు పాలు వంటి అదనపు ప్రయోజనాలు కూడా కల్పిస్తున్నారు.

సెంట్రల్ చైనాలోని టియాన్మెన్ నగరంలోనూ రెండో బిడ్డకు జన్మనిచ్చే తల్లులకు నగదు సాయంతో పాటు, చిన్నారికి మూడేళ్లు వచ్చేవరకు నెలనెలా భత్యం ఇస్తున్నారు. మూడో బిడ్డ పుడితే ఈ భత్యం ఇంకా ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా, ఇల్లు కొనుగోలు చేసేందుకు ప్రత్యేక సబ్సిడీ కూడా అందిస్తుండటం విశేషం. ఈ పథకాల ప్రభావంతో ఆ నగరంలో గతేడాది జననాల రేటు 17 శాతం పెరిగినట్లు అధికారిక నివేదికలు చెబుతున్నాయి.

దశాబ్దాల పాటు కఠినంగా అమలు చేసిన 'ఒకే బిడ్డ' విధానాన్ని 2016లో రద్దు చేసినప్పటికీ, చైనాలో జననాల రేటు పడిపోతూనే ఉంది. 2016లో 1.8 కోట్లుగా ఉన్న జననాల సంఖ్య, గతేడాదికి 95 లక్షలకు పడిపోయింది. ఇదే పరిస్థితి కొనసాగితే 2100 నాటికి చైనా జనాభా 80 కోట్లకు పడిపోవచ్చని ఐక్యరాజ్యసమితి నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకే చైనా ప్రభుత్వం ఈ భారీ ప్రోత్సాహకాల మార్గాన్ని ఎంచుకుంది.

## విదేశాలు చుట్టే మోడీకి.. మణిపూర్ వెళ్లే తీరిక లేదు

**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణకు చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించార న్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. పలహ్గాం ఘటన తరవాత ఆపరేషన్ సింధూర్‌కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్దాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపుర్ వాసులు భారతీయులు కాదా?అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు' అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీలాగా ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. ~రాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్దాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

## నేడు శివరాంపల్లి, మైలార్ దేవ్ పల్లి, కిస్మత్‌పూర్, ఇబ్రహీంబాగ్, హిమాయత్ సాగర్‌లలో...

రాజేంద్రనగర్/బండ్లగూడ/మణికొండ, జూలై 4(నమస్తే ఉదయం) శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని హసన్ నగర్ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన హసన్ నగర్, బాబా నగర్, ఇందిరానగర్, ఎన్టీఆర్ నగర్, డ్రీమ్ వ్యాలీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన నైజర్ ఫంక్షన్ హాల్, ఆరంగర్ ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి 2:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



### కిస్మత్పూర్ లో..

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో స్నేహిత సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన మీ చల్ కాలనీ, వినాయక నగర్, డి డి కాలనీ, కాళీ మందిర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచన్పల్లి ఎంక్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా శనివారం ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.

### మైలార్ దేవుపల్లిలో...

మైలర్ దేవుపల్లి విద్యుత్తు సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం వివిధ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని బండ్లగూడ విద్యుత్ స్పీకర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు వినాయక నగర్, అయేషా కాలనీ, అలీ నగర్, అహమ్మద్ నగర్, కింగ్స్ ఎవెన్యూ, రీగల్ గార్డెన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు సుభాన్ కాలనీ, ఎండల్ ఏరియా, మిలాన్ కాలనీ, అన్మోల్ గార్డెన్ బ్యాక్ సైడ్ లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### హిమాయత్ సాగర్ లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. శనివారం మధ్యాహ్నము రెండున్నర నుండి మూడు గంటల వరకు స్నేహిత హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన స్నేహిత హిల్స్ ఫేస్-1,2, ఇండియన్ పబ్లిక్ స్కూల్, రాయల్ ఓక్ ఫర్నిచర్ ప్రాంతం, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం ఐదున్నర వరకు ఖాళీ మందిర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఇండస్ వ్యాలీ, సంజయ్ గాంధీనగర్, భవాని కాలనీ, బైరాగి గూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకి ఆశ్రమం, శివపురి, గంధం గూడ గృహాలు, వాంటేజ్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వాంటేజ్ కాంప్లెక్స్, అడ్జసెంట్ విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

### ఇబ్రహీం బాగ్ (మణికొండ) లో...

ఇబ్రహీం భాగు విద్యుత్ సెక్షన్ పరిధిలో గల ఓల్డ్ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13, కులి కుతుబ్షా కాలనీ, పెంటయ్య నగర్, స్కైలా అపార్ట్మెంట్, వినాయక నగర్ ఫేస్-2, మణికొండ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు కేపిఆర్ కాలనీ, మణికొండ గార్డెన్, సుందర్ గార్డెన్, ఆంధ్ర బ్యాంక్ ఏరియా, పోచమ్మ కాలనీ, 9 బార్ సైడ్, సెక్రెటరీ పరిధిలో ఉదయం పదిన్నర నుండి 11 గంటల వరకు అల్కాపూర్ సెక్టర్ 2ఏ, 2 బి, సి, డి సెకరెటరీ కాలనీ, ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ కుమార్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.



దొడ్డి కొమరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## దొడ్డి కొమరయ్యకు ఘనంగా నివాళులర్పించిన కురుమ సంఘం నాయకులు

రాజేంద్రనగర్, జూలై 4(నమస్తే ఉదయం) దొడ్డి కొ మురయ్య కి హైదరాబాద్ పాలమూరు కురువ సంగం జంట నగరాల అధ్యక్షులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ కురుమ మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది హైదరాబాద్ పాలమూరు కురువ సంఘం జంట నగరాల అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూతెలంగాణ తల్లి గౌరవాన్ని నిలబెట్టినతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి దశ ఉద్యమం కారుడు యుక్త వయసులోనే దొడ్డి కొమరయ్య అమరుడయ్యాడు జన జాగరణకు మేల్కొలుపుగా నిలిచిన బహుజన పీడిత జనాల ఉద్యమానికి నిదర్శనంగా తెలంగాణ ఆత్మగౌరవా పోరాటానికి ప్రధమ బలిదానంగా దొడ్డి కొమరయ్య గారు నిలిచారు ఆయన పట్ల గౌరవార్పణంగా నివాళులు అర్పించి సమాజ శ్రేయస్సు కోసం కుల ఐక్యత వికాస దశగా పనిచేయాలని సంకల్పం చేశారు వీరి త్యాగాలను శాశ్వత జ్ఞాపకాలు గా వర్ధంతి సందర్భంగామేం ఆయన త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పిస్తుఆయన పోరాటం వల్లే తెలంగాణ స్వప్నం నెరవేరింది."ఈ కార్యక్రమంలోహైదరాబాద్ పాలమూరు కురువ సంగం జంట నగరాల అధ్యక్షుడులుమైలార్‌దేవ్ పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్ తో పాటు కురువ సంఘం పెద్దలు మల్లేష్ కిష్టప్ప రాములు లక్ష్మణ్ రవి నామాల రాము కురుమూర్తి రఘు వీర్ హెచ్ పి కే ఎస్ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికై కౌన్సిలింగ్ తేదీల ప్రకటన

బుద్వేల్, జూలై 4 (నమస్తే ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి జులై 8 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు యూనివర్సిటీ ఆడిటోరియం లో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లుగా విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ హెచ్ విద్యా సాగర్ ఓ ప్రకటన లో తెలిపారు . ఈ డిప్లొమా కోర్సుల ప్రవేశానికై పాలీసెట్ ర్యాంకు తప్పని సరి అన్నారు . కౌన్సిలింగ్ కు హాజరయ్యే ర్యాంకుల వివరాలు ఆయా తేదీలు, వివరాలు మొదలగునవి విశ్వ విద్యాలయ వెబ్ సైట్ పై చూడగలరని రిజిస్ట్రార్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కు హాజరయ్యే అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు నిర్ణీత ఫీజును కూడా తీసుకరావాలని రిజిస్ట్రార్ తెలిపారు. సీట్ల కేటాయింపు పాలీసెట్ ర్యాంక్ ల ఆధారంగా జరుగుతుందన్నారు . రిజర్వేషన్ ల నిబంధనలకు లోబడి కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలియజేసారు. కౌన్సిలింగ్ కు సంబంధించిన ఇతర వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్ ను సందర్శించాలన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

## సహకార సంస్థల ఆధ్వర్యంలో వాక్ ఏ థాన్

బుద్వేల్, జూలై 4(నమస్తే ఉదయం) : అంతర్జాతీయ సహకార సంవత్సరం బి 2025 సందర్భంగా సహకార శిక్షణ సంస్థలైన తెలంగాణ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు, కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ కో ఆపరేటివ్ మేనేజ్ మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడిగా వాక్-ఎ-థాన్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. తెలంగాణ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ వై కే రావు ఈ కార్యక్రమాన్ని సహకార జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా, ఈ రెండు సహకార శిక్షణ సంస్థల ఉద్యోగులు, శిక్షణార్థులు , అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు మనం ఈ అంతర్జాతీయ సహకార సంవత్సరం బి 2025 ను "సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి" అనే నినాదంతో పాటిస్తున్నామని నొక్కి చెప్పారు. స్థిరమైన అభివృద్ధి, ఆర్థిక స్థితిస్థాపకత పేదరికం తగ్గింపు, ఉపాధి కల్పన వంటి విధానాలపై ప్రజలకు సహకార సంఘాల ద్వారా అవగాహన కల్పించాలని కోరారు. సహకార విధానాల నినాదాలతో రాజేంద్రనగర్ వీధులు మార్మోగాయి. ఈ వాక్-ఎ-థాన్ కార్యక్రమంలో డైరెక్టర్ రాయప్ప, సీటీ ఐ డైరెక్టర్ గణేషన్, ఐ సీ ఎం ఉద్యోగులు, శిక్షణార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

డ్రైనేజీ పైపు లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్




## మాపల్ టౌన్‌లో డ్రైనేజీ పైపు లైన్ పనులకు శంకుస్థాపన

బుద్వేల్, జూలై 4 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్, హైదర్‌గూడ మాపల్ టౌన్ లో రూ.19లక్షల అంచనా వ్యయం తో నిర్మిచనున్న డ్రైనేజీ పనులకు శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పి అర్చన జయ ప్రకాష్,డివిజన్ నాయకులు అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కుట్టు మిషన్ లు పొందిన లబ్దిదారులు

## ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం ద్వారా 21 మందికి కుట్టు మిషన్‌లు

### పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

బుద్వేల్, జూలై 4(నమస్తే ఉదయం): ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం ద్వారా శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన 21 మంది మైనారిటీ మహిళలకు శుక్రవారం కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు కుట్టు మిషన్ లు అందచేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ కో ఆర్డినేటర్ ప్రమీల , రెవరెండ్ సునీల్ సామ్యూల్ , పాస్టర్ బట్టు శ్రీకాంత్ , పాస్టర్ . దినకర్ , నాయకులు రగడంపల్లి శ్రావణ్, పలుగు చెరువు మహేష్ , పడమటి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





సెల్ ఫోన్ నుంచి పొగలు వచ్చి కాలుకు గాయమైన శ్రీనివాస్

సెల్ ఫోన్ వేడెక్కి గాయమైన శ్రీనివాస్ కాలు

## సెల్ ఫోన్ వేడెక్కి కాలుకు గాయం

బుద్వేల్, జూలై 4(నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ కు చెందిన శ్రీనివాస్ అనే యువకుని సెల్ ఫోన్ జేబులో వేడెక్కడం తో అతనికి గాయాలైనాయి. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.....అత్తాపూర్ కు చెందిన శ్రీనివాస్ పెయింటింగ్ పని చేస్తాడు. శుక్రవారం ఉదయం తన వీవో ఫోన్ ను జేబులో పెట్టుకొని బండిపై అత్తాపూర్ నుంచి లంగర్ హౌజ్ వెళ్తున్నాడు. అత్తాపూర్ బ్రిడ్జి వద్ద కు రాగానే జేబు వేడిగా అనిపించింది. కాసేపటికే జేబులో నుంచి పొగలు వస్తుండటంతో బైక్ పక్కకు ఆపి పోన్ బయటకు తీయగా కాలు కు కాలింది. అనుకోని ఈ సంఘటనకు బిత్తరపోయిన శ్రీనివాస్ చికిత్స కోసం స్థానికంగా న్న హాస్పటల్‌కి వెళ్ళాడు . అత్తాపూర్ కు చెందిన డాక్టర్ జగన్మోహన్ రెడ్డి శ్రీనివాస్ కు వైద్యం అందిస్తున్నారు.



షాది ముబారక్ చెక్ లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ , తహసిల్దార్ బి రాములు

## రాజేంద్రనగర్‌లో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

బుద్వేల్, జూలై 4 (నమస్తే ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్ర నగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ బి రాములు తో కలిసి కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. 426 మందికి షాదీముబారక్, 75 మందికి కల్యాణ లక్ష్మి లను కలపి మొత్తం 501 చెక్కులను ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ బి రాములు, నాయకులు బండారి శంకర్, రమాదేవి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు





ఆస్ట్రేలియా దేశం లోని మెల్బోర్న్ లో గల డీకెన్ యూనివర్సిటీ బవర్డ్ క్యాంపస్ లో మాస్టర్స్ చేయడానికి వెళ్తున్న సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య కుమార్తె స్నేహ అప్పారెడ్డి గూడెం కు శుక్రవారం సాయంత్రం శుభాకాంక్షలు చెబుతున్న పాత్రికేయులు మేకల దామోదర్ రెడ్డి, బుడిగె బాబు రావు, మెక్కొండ ప్రేమ్ రాజ్, వర్కాల చందు, కోరని మహేష్, స్నేహ బంధువులు, కుటుంబ సభ్యులు, తదితరులు
రాజేంద్రనగర్,
నమస్తే ఉదయం




# జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్‌లకు 12 పతకాలు







క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన శాంతి నగర్ ఎస్సై నాగ శేఖర్ రెడ్డి.. ఫింగర్ ప్రింట్ విభాగంలో సిల్వర్ మెడల్ అందుకుంటున్న పీఎస్ఐ సతీష్ రెడ్డి.. సిల్వర్ మెడల్

**జోగులాంబ జోనల్ పరిధిలో జరిగిన పోలీస్ డ్యూటీమీట్ లో జోగులాంబ గద్వాల్ జిల్లాకు 3 బంగారు, 6 రజత, 3 కాంస్య పతకాలు:అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపిన జిల్లా ఎస్ పి టి శ్రీనివాస రావు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై4(నమస్తే ఉదయం)జోగులాంబ జోనల్ - 7 స్థాయి లో రెండు రోజుల పాటు నాగర్ కర్నూల్ లో నిర్వహించిన పోలీస్ డ్యూటీ మీట్ లో జోగులాంబ గద్వాల్ జిల్లా కు 3 - గోల్డ్, 6- సిల్వర్, 3 కాంస్య పతకాలు లభించాయి. పతకాలు సాధించిన పోలీస్ అధికారులు, సిబ్బంది జోగులాంబ జోన్ -7 డి. ఐ. జి ఎల్. ఎస్ చౌహాన్ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పతకాలు సాధించిన అధికారులను సిబ్బందిని అభినందించారు.

**పతకాలు సాధించిన పోలీస్ అధికారుల వివరాలు**

మెడికో లీగల్ ఓరల్ టెస్ట్ విభాగంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి కు సిల్వర్ మెడల్,

క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ విభాగంలో శాంతి నగర్ ఎస్సై నాగ శేఖర్ రెడ్డి కు సిల్వర్ మెడల్, ఫింగర్ ప్రింట్ విభాగంలో పీఎస్ఐ సతీష్ రెడ్డి కు సిల్వర్ మెడల్ , బాంబు స్క్వాడ్ గ్రౌండ్ సెర్చ్ విభాగంలో కానిస్టేబుల్స్ కిరణ్ కుమార్, మధు లకు గోల్డ్ మెడల్, రూమ్ సెర్చ్ విభాగంలో కిరణ్ కుమార్, మధు లకు బ్రాంజ్ మెడల్స్, కంప్యూటర్ అవేర్నెస్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ కు సిల్వర్ మెడల్, డాగ్ స్క్వార్డ్ విభాగంలో కానిస్టేబుల్స్ రాఘవేంద్ర, సాదిక్ ల కు సిల్వర్ మెడల్స్, వీడియో గ్రాఫీ %ద% ఫోటో గ్రాఫీ విభాగంలో కానిస్టేబుల్ రంజిత్ కుమార్ కు గోల్డ్ మెడల్, బ్రాంజ్ మెడల్స్ మొత్తం 12 మెడల్స్ సాధించారు.

# జూరాలకు కొనసాగుతున్న వరద

మొదటి పేజీ తరువాయి...

వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 37.646 టీఎంసీకు గాను 30.98 టీఎంసీల నీరు నిల్వఉంది. ఎగువ ప్రాంతం నుండి 99,583 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, దిగువకు 99,583 క్యూసెక్కులను వదులుతున్నారు. జూరాల జలాశయం 9.667 టీఏంసీకు గాను 7.991 టీఎంసీల నీరు నిల్వ ఉంది. శుక్రవారం సాయంత్రం ఎగువ ప్రాంతం నుండి జూరాలకు 1,15,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా.. ప్రాజెక్టు 14 గేట్లు దిగువకు 95,566 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. జూరాల కుడి, ఎడమ కాలువలు, బీమా లిఫ్ట్-1, విద్యుత్ ఉత్పత్తికి, కోయిల్ సాగర్ సమాంతర కాలువలకు అన్నింటికి కలిపి 1,27,659 క్యూసెక్కులకు వదులుతున్నట్టు జూరాల వరద నియంత్రణ కార్యాలయ అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు పూర్తిస్థాయి నీటి మట్టంతో కళకళలాడుతుండడంతో అక్కడి ప్రాజెక్టుల నుండి వస్తున్న వరద నీటితో జూరాల వద్ద జలకళ సంతరించుకుంది. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకొని జూరాల ప్రాజెక్టులపై ఆధారపడి నిర్మించ బడ్డ ఎత్తిపోతల పథకాలకు అధికారులు నీటిని విడుదలను కొనసాగిస్తుండడంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమవు తోంది.

**జూరాల జలవిద్యుత్ కేంద్రంలో నాలుగు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి**

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో జూరాల జలవిద్యుత్ కేంద్రంలో జెన్కో అధికారులు నాలుగు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టారు. జూరాల వరద నీటి నుంచి 29,494 క్యూసెక్కులను వినియోగించుకొని విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నట్లు జెన్కో అధికారులు తెలిపారు. మరో రెండు యూని ట్లను త్వరలోనే ప్రారంభించి ఆరు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టేం దుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక్కడ తెలిపారు. జూరాలకు వస్తున్న వరద ఉధృతిని ఎప్పటికప్పుడు జెన్కో ఉన్నతాధికారులు పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందిస్తున్నారు.




# జిల్లా స్థాయి పుట్ బాల్ జట్టు ఎంపిక

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై4(నమస్తే ఉదయం)గద్వాల ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జూనియర్ బాలికల ఫుట్‌బాల్ జట్టు సభ్యుల ఎంపిక ప్రక్రియను శుక్రవారం జిల్లా కేంద్రంలోని సోమనాద్రి స్టేడియంలో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడి, ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలోఈ ఎంపికల్లో సుమారు 30 మంది క్రీడాకారునిలు పాల్గొన్నారు.అత్యంత ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను 18 మందిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈనెల 9నుంచి 12 వరకు ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టు ప్రాతినిధ్యం వహిస్తుందని గద్వాల జిల్లా డీవైఎస్ఓ పి జితేందర్, ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకట్రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి విజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్, డిప్యూటీ తాసిల్దార్ పీ ప్రశాంత్ గౌడ్, సీనియర్ క్రీడాకారులు రాజారెడ్డి,అజయ్, వినోద్ మనోజ్, తరుణ్, మధు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ సమరభేరి సభకు తరలి వెళ్లిన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు

వరంగల్ జూలై 4 (నమస్తే ఉదయం బ్యూరో):ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ హనుమకొండ నర్సంపేట్ ములుగు మహబూబాబాద్ జనగాం స్టేషన్ ఘన్పూర్ పాలకుర్తి పరకాల భూపాల్ పల్లి నియోజకవర్గ కేంద్ర పరిధిలోని మండలాలు గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు వివిధ వాహనాల ద్వారా హైదరాబాదులో నిర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి సభకు వెళ్లారు.వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగే గ్రామ అధ్యక్షుల సమ్మేళనానికి హాజరవుటకు గాను వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు మూడు బస్సులు 25 కార్లలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో 25 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజ్ శిరీష శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, ధూపం సంపత్, బిల్లా శ్రీకాంత్, దామెర సర్వేశం జన్ను రవి, కరాటే ప్రభాకర్, మాజీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు చాగంటి



శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంట రాజు, ఎల్ శ్రీనివాస్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉమేందర్,ఎండి ఆదాం, వెల్దండి లక్ష్మణ్, గజ్జెల లింగమూర్తి, అరెల్లి రవి,గొల్లెన రవి, కాశెట్టి వేణు, తోట బాలరాజు,పూల సంపత్,గుండేటి సతీష్, చిరంజీవి,కొమ్ముల రాజకుమార్, కూచన ఏకాంబరం,జన్ను వేణు, ప్రశాంత్, వరంగల్ తూర్పు యూత్ అధ్యక్షుడు ఎండి సలీం బృందం తో పాటు మరో 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు.

# కాల్వలు, డ్రైనేజీ పునరుద్ధరణ పనులు త్వరగా చేపట్టండి

**నాలాలు, డ్రైనేజీల కబ్జాలపై చర్యలు తీసుకోవాలి**

**అర్థాంతరంగా నిలిచిన పనులపై దృష్టి సారించాలి**

**భద్రకాళి చెరువు విస్తీర్ణం తగ్గింపుతో పొంచి ఉన్న ప్రమాదం**

వరంగల్ జూలై 4 ( నమస్తే ఉదయం బ్యూరో): వరంగల్ మహానగరంలో ముంపు ప్రాంతాలు ఏటేటా పెరుగుతున్నాయని, నాలాల కబ్జా, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో చినుకుపడితే నగరవాసులు జంకుతున్నారని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. శుక్రవారం డబ్ల్యూజీఎంసీ కమిషనర్‌కు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో చిన్నపాటి వర్షానికే జనావాసాలు, కాలనీలు నీట మునుగుతున్నాయని ధ్వజమెత్తారు. ఖిలావరంగల్‌లోని అగర్తల చెరువు కాలువ ద్వారా శివనగర్‌పై ప్రాంతం నుంచి వర్షపు నీరు శివనగర్, పెరిక వాడ, ఎస్.ఆర్.ఆర్ తోట అండర్ బ్రిడ్జి వంటి ప్రాంతాలను ముంచెత్తుతోంది అన్నారు. సైడ్ డ్రైన్స్ లేకపోవడంతో సమస్య ఏటేటా తీవ్రమవుతోందని వాపోయారు. ఇప్పటివరకు అగర్తల చెరువు నుంచి చేపట్టిన డ్రైనేజీ కాల్వ పనులు ఇంకా పూర్తి కాలేదని, గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు. తగ్గిన భద్రకాళి చెరువు విస్తీర్ణం,భద్రకాళి ఆలయ ఆధునీకరణ పేరుతో చేపట్టిన ఐలాండ్, మాడ వీధుల పేరుతో వైశాల్యాన్ని భారీగా తగ్గించారని, దీంతో ఇటు బొందివాగు నీరు చెరువులోకి వెళ్లే పరిస్థితి లేదని



మహా నగరాన్ని ముంపు నుంచి కాపాడాలని నగర కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

రవికుమార్ పేర్కొన్నారు. భద్రకాళి చెరువుపూడిక తీత పనులు పూర్తి కాకపోవడంతో వర్షాకాలంలో సంతోషిమాత గుడి పరిసరాలు, హంటర్ రోడ్ తదితర ప్రాంతాలు మరింత నీట మునిగే ప్రమాదముందన్నారు. అలాగే ఇదే ప్రాంతంలో ఉత్తర, దక్షిణ భారతాన్ని కలిపే వరంగల్-కాజీపేట రైల్వే ట్రాక్ కూడా ముంపు పడడం ఖాయమన్నారు.బొందివాగుపై దృష్టి సాధించాలన్నారు.ఎగువ నుంచి వరంగల్ మహా నగరంలోకి ప్రవేశించే బొందివాగు సమస్యను పరిష్కరించడంలో ఏళ్ల నుంచి తాత్సారం జరుగుతోందని పాలకుల తీరును ఆయన దుయ్యబట్టారు. మామునూరు నుంచి భద్రకాళి చెరువు వరకు చాలాచోట్ల వాగు కబ్జాకు గురైందని, గతంలో విస్తరణ పనులు చేపట్టినా ఇంకా పూర్తికాక పోవడం అధికారులు చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందని ఎద్దేవా చేశారు. అలాగే వరంగల్ దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు వరద నీరు ఆటోనగర్, డాక్టర్స్ కాలనీ మీదుగా కోట చెరువుకు వెళ్లే నాలా పనులు అర్థాంతరంగా ఆగిపోయాయని, ఫలితంగా ముంపు ప్రాంతాలు మరింత ముంపునకు గురవుతున్నాయని స్పష్టం చేశారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి నాలా కబ్జా చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీంలను నగరంలో ముంపు ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో ముందు జాగ్రత్త చర్యగా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీంలను అందుబాటులో ఉంచాలని గంట రవికుమార్ సూచించారు. బాధితులను సకాలంలో తరలించేందుకు తగిన బోట్లను కూడా సమకూర్చాలన్నారు. సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు వేగవంతంగా చేపట్టేలా చూడాలని, మహానగరాన్ని ముంపు నుంచి తప్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు ఆడెపు స్వప్న, గందె కల్పన, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, పెద్ది నవీన్, బిజెపి నాయకులు గందె నవీన్, ఆడెపు సదానందం, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళికృష్ణ, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, పెద్ది నవీన్, బిజెపి మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు అంకాల జనార్ధన్, కందుకూరి శ్రీనివాస్, జెట్లింగ్ శివప్రసాద్,కొత్తపెల్లి రాజేష్, సుంకరి రాజు, మహిళా మోర్చా నాయకురాలు కూరతోట రాజేశ్వరి, నిహారిక పాల్గొన్నారు.

# బాలానగర్ నుండి ఎల్.బి.స్టేడియంకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ నేతలు

కూకట్‌పల్లి, జూలై 4 (నమస్తే ఉదయం) ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఎల్.బి. స్టేడియం లో జరుగుతున్న జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బాలానగర్ నుండి తరలి వెళ్లారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, సీనియర్ నేతలు పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, భరత్, బండిగా నరసింహ, మందాడి విజయ కుమారి, మట్టే ప్రసన్న కుమార్, జెల్లా శివ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల కోసం వంగవీటి రంగా చేసిన సేవలు మరువలేనివి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

కూకట్‌పల్లి, జూలై 4 (నమస్తే ఉదయం) పేద ప్రజల కోసం మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి రంగా చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రంగా గారి 78వ జయంతిని పురస్కరించుకుని కేపీహెచ్బీ కాలనీ బస్టాండ్ లో ఉన్న రంగా విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఆయన అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ యోధుడు, దళితుల, గిరిజనుల, మైనారిటీల హక్కుల కోసం పోరాడిన ప్రజానాయకుడు వంగవీటి మోహన రంగ అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గాలి బాలాజీ, గంధం కరుణాకర్ నాయుడు, యువ నాయకుడు శివ చౌదరి, కాపు సంఘ ప్రెసిడెంట్ భరత్, రంగమోహన్, వెంకట నాగేశ్వరావు, పున్నారావు , రాజా, గంధం రాజు, కొల్లి సత్యనారాయణ, కిలారి బాబు, పి ఆర్ నాయుడు, నల్లినికాంత్, అట్లూరు దీపక్, పృథ్వీ, గంధం సోదరులు, ఇతర పెద్దలు, రంగా గారి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



కాంగ్రెస్ సభకు బయలుదేరిన పార్టీ మహేశ్వరం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

# ఖర్గే సభకు భారీగా తరలిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

**స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మ ర్రతం పట్టడం ఖాయం: కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం, జూలై 4(నమస్తే ఉదయం) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గత ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి రాష్ట్ర ప్రజలు భారీ విజయం అందించటానికి సుముఖంగా ఉన్నారని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచన్న గారి లక్ష్మారెడ్డిఅన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నగరంలో తలపెట్టినకాంగ్రెస్ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి మాజీ శాసనసభ్యులు కిచెన్ అన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సామాజిక న్యాయం సన్నాహక సభకు ఈ ప్రాంతం నుంచి భారీగా నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు బూతు లీడర్లు ఆయా మండలాలు, మున్సిపాలిటీలు ,కార్పొరేషన్ల పరిధిలోని ఆయా బూతు ఏజెంట్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండలాల వారీగా పార్టీ అధ్యక్షులు, కార్పొరేషన్లు మున్సిపాలిటీల ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ అధ్యక్షులు ,మాజీ కార్పొరేటర్ ,మాజీ మున్సిపల్ చైర్మన్లు ,కౌన్సిలర్లు ఈ సన్నాహక సభకు ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు సరూర్నగర్ బడంగ్పేట్ మీర్పేట్ జెల్పల్లి తుక్కుగూడ మహేశ్వరం కందుకూర్ మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు సభకు భారీగా తరలివచ్చారు

**కార్గేసభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు**

మహేశ్వరం నియోజకవర్గం నుంచి నగరంలో జరిగిన ఏఐసిసి అధ్యక్షులు కార్గే సభకు మహేశ్వరి నియోజకవర్గం నుంచి మాజీ శాసనసభ్యులు కిచెన్ అన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు శుక్రవారం రాష్ట్ర రాజధాని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సామాజిక న్యాయం సన్నాహక సభకు ఈ ప్రాంతం నుంచి భారీగా నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు బూతు లీడర్లు ఆయా మండలాలు మున్సిపాలిటీలు కార్పొరేషన్ల పరిధిలోని ఆయా బూతు ఏజెంట్లు గ్రామ శాఖ అధ్యక్షులు మండలాల వారీగా పార్టీ అధ్యక్షులు కార్పొరేషన్లు మున్సిపాలిటీల ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ మాజీ మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు ఈ సన్నాహక సభకు ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు సరూర్నగర్ బడంగ్పేట్ మీర్పేట్ జెల్పల్లి తుక్కుగూడ మహేశ్వరం కందుకూర్ మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు సభకు భారీగా తరలివచ్చారు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దీప భాస్కర్ రెడ్డి. మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలి





**తెలంగాణ అభివృద్ధి కెసిఆర్ వల్లే సాధ్యం....**

**మళ్లీ కేసీఆరే కావాలంటున్న ప్రజలు...**

**గట్టు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై4 (నమస్తే ఉదయం) స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని కార్యకర్తలందరూ ఐకమత్యంగా ఉండి ఎన్నికలకు సిద్ధం కావాలని బాసు హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం గట్టు మండల కేంద్రంలోని అంబా భవాని దేవస్థాన ఆవరణలో ఏర్పాటుచేసిన లిమండల స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా బాసు హనుమంతు నాయుడు హాజరయ్యారు. అంతక ముందు బాసు హనుమంతు నాయుడును పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీతో,పెద్ద ఎత్తున స్వాగతం పలికారు అదే విధంగా అంబా భవాని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆశీస్సులను పొందారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ కట్టకు కొబ్బరికాయ కొట్టి,పార్టీ జెండాను సీనియర్ నాయకులతో కలిసి, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ పల్లెకు వెళ్లినా ఏ వాడకు వెళ్లినా మళ్లీ కేసీఆర్ సారే ముఖ్యమంత్రి కావాలంటున్నారని అన్నారు. తమకు సమయానికి రైతు బంధు వేయాలని వేడుకుంటున్నారన్నారు. కనీసం 30 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ గ్రామంలో కూడా అభివృద్ధి జరగడం లేదని మండిపడ్డారు. అబద్ధపు హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ శ్రేణులను బలపర్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలువాలని అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నాయకులంతా సమన్వయంతో పని చేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, జి.రాఘవేంద్ర రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, శ్రీనివాస్ గౌడ్, చక్రధర్ రావు, అంగడి బస్వరాజు,మాజీ ఎంపిటిసి మహేశ్వరి రాము నాయుడు,పటేల్ జనార్దన్ రెడ్డి,బీచుపల్లి,గోవిందు, మోనేష్, జయసింహ రెడ్డి, వెంకటేష్,చక్రధర్ రెడ్డి,గంజిపేట రాజు,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,బాసు గోపాల్,రాయపురం వీరేష్,నూర్ పాషా,రాజు నాయుడు, బోయలగూడెం నాగరాజు,గాజుల కృష్ణా రెడ్డి,తుమ్మలపల్లి మద్దిలేటి,వీరేష్ గౌడ్,కొళాయి భాస్కర్,తిమ్మప్ప, ఎండీ.మాజ్, కంగారు తిమ్మప్ప,బాసు బొజ్జయ్య నాయుడు,మహేష్ గౌడ్,రోల్లి కృష్ణ,ముని మౌర్య,చాకలి శ్రీనివాసులు, గంగాధర్, గోవర్ధన్, నరసింహులు, వీరేష్,ఆంజనేయులు, రాజు, వెంకటేష్,నల్లగట్టు రాముడు మరియు మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కంపెనీలు ఆర్గనైజర్ వ్యవస్థ

## సీడ్ పత్తి అంటేనే గుర్తొచ్చేది నడిగడ్డ ప్రాంతం..-జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై4 (నమస్తే ఉదయం) కంపెనీలు ఆర్గనైజర్ వ్యవస్థ రైతులను మోసం చేస్తోందనిజిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆరోపించారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డీకే బంగ్లాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోనే పత్తి పంట అత్యధిక సాగుచేసే ప్రాంతం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నడిగడ్డ ప్రాంతం అన్నారు.అలాంటి ప్రాంతంలో ఈ రోజు రైతును నట్టేట ముంచేస్తు నిట్టనిలువునా మోసం చేస్తున్న కంపెనీల పై చట్టరీత్య చర్యలు తీసుకుని రైతుకు న్యాయం చేయాలని జిల్లా బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుంది..

రైతులను పంట వేసుకొండని ప్రోత్సహించిన విత్తన కంపెనీలు ఆర్గనైజర్ ల మాటను నమ్మి రైతులు పెట్టుబడిని అప్పుగా తెచ్చుకొని పంట వేసుకుంటే ఈ రోజు అదే కంపెనీలు మేము మీతో విత్తనాలు కొనం కొంటె ఎకరాకు 2 కింటాలు ,కింటాన్నార మా పరిమితికి మించి మేము తీసుకొము అంటూ హుఖుమ్ జారీ చేస్తూ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న కంపెనీలపై రైతుల తరపున బీజేపీ పార్టీ పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు.పత్తి పంట వేసి నష్టపోయిన రైతుకు ఆ నష్టాన్ని పూడ్చే బాధ్యతను కంపెనీలతో పాటు,ఆర్గనైజర్ లు తీసుకోవాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

పత్తి పంటను సాగు చేసి నష్టపోయిన రైతుల తరపున సోమవారం పాత బస్టాండ్ దగ్గర ధర్నా కార్యక్రమం ఉంటుందని జోగులాంబ జిల్లా నుండి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ , జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్,జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టాన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,బిజెపి నాయకులు తిమ్మన్న,బద్రి తదితరులు ఉన్నారు..

# పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీలు

**తమ వైపునకు ఎవరూ రారనే ధీమాలో ఆర్ఎంపీలు, నకిలీ వైద్యులు**

**సీజ్ చేసిన పక్షం రోజుల్లోనే క్లినిక్‌లు మళ్లీ ఓపెన్**

**గద్వాల జిల్లా వైద్యారోగ్య శాఖ పనితీరుపై విమర్శల వెల్లువ**

**ఇష్టానుసారంగా యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ వినియోగం**

గద్వాల ప్రతినిధి, జూలై4 (నమస్తే ఉదయం)పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే. దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు.

### సీజ్ చేసిన పక్షం రోజుల్లోనే క్లినిక్‌లు మళ్లీ ఓపెన్

తెలిసీ తెలియని, అవగాహన లేని, అశాస్త్రీయ విధానంలో



ఆర్.ఎం.పి వైద్యశాలను తనిఖీ చేస్తున్న వైద్యశాఖ అధికారులు

వైద్యం చేస్తూ పేదల ప్రాణాలతో ఆడుకుంటున్న ఆర్ఎంపీలు, నకిలీ వైద్యులపై చర్యలు తీసుకోవడంలో గద్వాల జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు విఫలమయ్యారనే విమర్శలున్నాయి. ఎప్పుడో ఒకసారి తప్పని పరిస్థితుల్లో వైద్యారోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేసి ఒకటి రెండు ఆర్ఎంపీల క్లినిక్‌లను సీజ్ చేసినా%ఔ%పక్షం రోజుల్లోనే అవి మళ్లీ కొనసాగడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత సంవత్సరం డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో అయిజ,గట్టు, కేటిదొడ్డి, ధరూర్, ఇతర మండలాలో గల ఆర్ఎంపీ క్లీనిక్ లు తనిఖీ చేసి సీజ్ చేశారు. కొన్ని రోజుల తర్వాత స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రోద్బలంతో మళ్లీ తెరుచుకున్నాయి.

### డెంగ్యూ, మలేరియాకు వారి వద్ద చికిత్స..

వర్షాకాలం, శీతాకాలం సీజనల్లో ప్రజలు ఎక్కువగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాల భారిన పడుతుంటారు. దాదాపుగా గ్రామీణులు తమకు అందుబాటులో ఉండే ఆర్ఎంపీలను ఎక్కువగా ఆశ్రయిస్తారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ , ప్రైవేటు ఆసుపత్రులు గ్రామీణ ప్రాంతాలకు దూరంగా ఉండటంతో పాటు రవాణ సౌకర్యం లేక గ్రామీణ ప్రాంత రోగులు దగ్గరలోని ఆర్ఎంపీ వద్దకు వెళ్లేందుకు మొగ్గ చూపుతారు. అయితే దీన్ని ఆసరా చేసుకుని కొందరు ఆర్ఎంపీలు తెలిసీ తెలియని వైద్యంతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వైద్యం తెలియక పోయినా తమకు తెలిసిన మందులు రాసి ఇస్తున్నారు. జ్వరంతో ప్లేట్లెట్లు తగ్గితే ప్లేట్లెట్ పెంచుతామని సెలైన్లు పెడుతూ ఇంజెక్షన్లు ఇస్తూ చికిత్స చేస్తున్నారు. తమ వైద్యంతో ప్లేట్లెట్లు పెరగకపోగా ఇంకా తగ్గి ప్రాణాపాయస్థితికి వచ్చే రోగిని కార్పొరేట్ ఆస్పత్రికి రిఫర్ చేస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. జిల్లాలోని ఓ మండల కేంద్రంలో జ్వరం వచ్చిన రోగులు ఆర్ఎంపీని ఆశ్రయించాడు. ఇంజెక్షన్ లు ఇచ్చిన తర్వాత రోగులకు వాపు రావడంతో గద్వాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించినట్లు బాధిత రోగులు పేర్కొన్నారు. ఇలా అనేక గ్రామాలలో అరకొర వైద్యం నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు రోగులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ %-% 2010 ప్రకారం ఆర్ఎంపీలు నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పరిమితికి మించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలపైన దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరిగింది. అర్ఎంపీ వల్ల రోగులకు వైద్యం వికటించిన విషయం మా దృష్టికి రాలేదు. ఎవరైన అలా చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు.



## శాకాంబరీ మాత అలంకారంలో శ్రీ అంబభవాని మాత



కొత్తకోట, జూలై 4(నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణం లో కొలువై న ఉన్న ముగ్గురమ్మల మూలపుటమ్మ గా నిత్యపూజలందుకునే శ్రీ అంబా భవాని మాతగా కొలువై నమ్మి న వారికి శక్తి స్వరూపిణిగా అభివృద్ధి మార్గాన నడిపిస్తూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను ప్రసాదించి మహిమాన్వితురాలు శుక్రవారం ఆషాఢమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకుని పలు రకాల కూరగాయలతో శాకాంబరీ మాత గా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు సాదాశివయ్య , ఆనందయ్య ప్రత్యేక పూజలు ,అభిషేకాలు, నిర్వహించారు. కొత్తకోట పట్టణ మహిళలు 41 రకాల పిండివంటలతో పుట్టింటి సారేగా అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పొగాకు అనీల్ కుమార్ పూజాకార్యక్రమాలలో పాల్గొని ఏర్పాట్లను తిలకించారు.




## సామాజిక న్యాయ సమర భేరి సభకు తరలిన కొత్తకోట మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

కొత్తకోట, జూలై 4(నమస్తే ఉదయం) హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులతో నిర్వహిస్తున్న సామాజిక న్యాయ సమర భేరి సభకు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి (%+వీ=%) గారి అధ్యక్షతన పెద్ద ఎత్తున తరలివచ్చిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తదితర నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి

కొత్తకోట, జూలై 4 నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి కోనేజెట్టి రోశయ్య 92.వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కార్యదర్శి ఎన్ జె బోయజ్, వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, మండలం ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, కురుమూర్తి దేవస్థాన కమిటీ సభ్యులు బాదం వెంకటేష్, రాష్ట్ర ఫిషరీస్ కార్యదర్శి సంద వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు పి రవీందర్ రెడ్డి, జె సుభాష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎం డి ముజీబ్, సాయిలు యాదవ్, గోకరన్న, నరసింహయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, శివరాములు, పెంటన్న యాదవ్, బాలరాజు, జనార్ధన్, సాయిరాం, కాంగ్రెస్ పార్టీ జి ఎం సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి డివిజన్ నుండి చలో ఎల్‌బి స్టేడియంకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**జెండా ఊపి బస్సులను ప్రారంభించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**

కూకట్‌పల్లి, జూలై 4 (నమస్తే ఉదయం) ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఎల్ బి స్టేడియం లో జరిగే గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశానికి కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ల ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న బస్సులకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, డివిజన్ మహిళా అధ్యక్షురా లు కృష్ణవేణి, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మందుల శివ కుమార్, ప్రగతి నగర్ వన్ ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, పోసాల రాజు, శ్రీకాంత్ రెడ్డి,అరుణ, సులోచన, కృష్ణ, సోఫన్, నాగార్జున, వాసు, మేఘనాథ్, బొట్టు రాజు, బచ్చలి రవి, కొండల్, మహేష్, నరేందర్, తదితరులు సభకు తరలి వెళ్లారు.



## భూములు కోల్పోయిన రైతులకు న్యాయపరంగా నష్టపరిహారం అందిస్తాం

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై4 (నమస్తే ఉదయం)భారత్ మాలా రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయపరంగా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శు క్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన అయిజ మండలం బింగిదొడ్డి, జడ దొడ్డి గ్రామాల రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రైతుల నుంచి ప్రత్యక్షంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూములు కోల్పోయిన ప్రతి రైతుకూ న్యాయం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నష్టపరిహారాన్ని పెంచే దిశగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో చర్చలు జరుపుతున్నామని, తగిన నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు సర్వీస్ రోడ్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు, కలెక్టర్ స్పందిస్తూ,సర్వీస్ రోడ్ అంశాన్ని మళ్లీ పరిశీలించి, అవసరమైతే మార్పులు చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రైతుల వల్లే ఈ ప్రాజెక్టు ఈ స్థాయికి చేరుకుందని,వారి సహకారం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం అందిస్తే, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.



**వైద్యం కోసం ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**

## సీఎం సహాయ నిధి పేదల వైద్య సహాయానికి వరం లాంటిది: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, జూలై 7(నమస్తే ఉదయం) పేదల వైద్యం కోసం సీఎం సహాయ నిధి వరం లాంటిదని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. కొత్తకోట టౌన్ 11వ వార్డ్ కు చెందిన ఎం ఆంజనేయులు కి వైద్యం నిమిత్తం రూ, 2,50,000, లక్షల యాభై వేల ఎల్ ఓ సి దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి , చెర్లపల్లి మాజీ సర్పంచ్ సూది రెడ్డి శేఖర్ రెడ్డి ,మదునాపూర్ మండల రైతు బంధు అధ్యక్షులు హనుమాన్ రావు , శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# సీఎం వెంటనే జూరాల ప్రాజెక్టును సందర్శించాలి

**జూరాల గేట్ల విషయంలో ఇన్ని రోజులైనా ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడటం లేదు**

**గేట్ల మరమ్మతుల విషయంలో వాస్తవాలను కప్పిపుచ్చుతున్న మంత్రులు,అధికారులు.**

**ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలి: జాన్ వెస్లీ సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై4 (నమస్తే ఉదయం) పాలమూరు జిల్లా రైతులకు వరప్రదాయిని గా నిలిచిన జూరాల ప్రాజెక్టు ప్రమాదంలో పడటానికి పాలకులు చేసిన పాపలే కారణం అని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ ఆరోపించారు.శుక్రవారం సీపీఎం నాయకులు జూరాల ప్రాజెక్టును సందర్శించి తెగిపోయిన క్రస్ట్ గేట్ల రోప్ లను పరిశీలించారు.అక్కడే ప్రాజెక్టు అధికారులతో విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రాజెక్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు లక్ష ఎకరాలకు సాగు నీరును అందించే జూరాల ప్రాజెక్టు పై స్థానిక పాలకులు అనుసరించిన నిర్లక్ష్య విధానాల వల్లే ప్రాజెక్టు ప్రమాదంలో పడటానికి కారణాలని విమర్శించారు. ప్రాజెక్టు నిర్వహణ క్రస్ట్ గేట్ల మరమ్మతుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనబడుతోందని ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి లోపాలను సరి చేయడంలో నిర్లక్ష్యం చేసిందని అన్నారు.8 గేట్లు రోప్ లు తెగిపోయి ప్రమాదంలో ఉంటే ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.వెంటనే ముఖ్యమంత్రి జూరాల ప్రాజెక్టును సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.సొంత జిల్లా లో ఉండే ముఖ్యమైన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు.క్రస్ట్ గేట్ల రోప్ లను నాలుగు ఐదు సంవత్సరాల ఒకసారి మార్చాల్సి ఉన్నా ఎనిమిది పది సంవత్సరాలుగా మార్చడం లేదని కనీసం రోప్ లకు గ్రీసు వేయటంలో కూడా అధికారులు నిర్లక్ష్యం చేశారని గేట్ల నిర్వహణ మరమ్మతుల విషయంలో అధికారులు, కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడుతున్నట్టుగా రైతులు చెబుతున్నారని వాటిపై విచారణ జరపాలని అన్నారు.వాహనాల రాకపోకల కోసం బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం మంచి పరిణామం అని కానీ కేవలం కాగితాల వరకే పరిమితం కాకుండా వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వెంటనే ప్రాజెక్టును సందర్శించాలని, జూరాల ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, గేట్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రాజెక్టుపై కార్యకర్తలతో కలిసి నినాదాలు చేస్తూ జాన్ వెస్లీ నిరసన తెలిపారు.ఆల్ ఇండియా కిసాన్ సభ అఖిలభారత ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు బహుళార్థ సాధక ప్రాజెక్టు అని ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల ఎకరాల సాగు భూమికి నీరు అందించే ఇంతటి ప్రాజెక్టుకు గత బడ్జెట్లో రూ.17 కోట్లు కేటాయించారని కానీ ఒక్క పైసా ఖర్చు చేయలేదని మళ్లీ ఈసారి కూడా రూ. 17 కోట్లే కేటాయించారని ఖర్చు చేయడంలో ప్రభుత్వాలు తాత్సారం చేయకూడదని అన్నారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ 18 టిఎంసిల సామర్థ్యం గల జూరాల ప్రాజెక్టును పాలకుల అసమర్థ విధానాల వద్ద 9 టీఎంసీలకు పరిమితం చేశారని విమర్శించారు. జూరాల నిర్వహణకు సంబంధించిన సీఈ కార్యాలయాన్ని గద్వాల నుండి తరలిస్తున్న సందర్భంగా ప్రస్తుత అధికార ప్రతిపక్షాలు కనీసం మాట మాత్రమైన ప్రశ్నించలేదని విమర్శించారు. నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖ సమన్వయ లోపం వల్ల పరిమితికి మించి వాహనాల రాకపోకలను అరికట్టలేకపోయారని విమర్శించారు .పాలకుల అసమర్థ విధానాలు రైతుల శాపాలుగా మారాయని ప్రస్తుత ప్రాజెక్టు భద్రతకి తీవ్ర ముప్పు ఏర్పడే పరిస్థితి ఎదురయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఆర్.శ్రీరామ్ నాయక్ గద్వాల, వనపర్తి జిల్లాల కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, పుట్ట ఆంజనేయులు నాయకులు ఎండి. జబ్బార్, ఎండి. మహమూద్, బాల్ రెడ్డి, గోపి, ఉప్పేర్ నరసింహ, రేపల్లె దేవదాసు, పరంజ్యోతి, ఈదన్న, మంచాల నరసింహ వెంకటస్వామి, రామకృష్ణ, గజేంద్ర, వీరేష్, పవన్, మేకల నరసింహులు, మోష, వినయ్, కృష్ణ, ఆనంద్ ,వెంకటరామయ్య తో పాటు గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఒక్కటే శ్రీరామ రక్ష

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది**

**బూటకపు గుజరాత్ మోడల్ ను చూపించి బీజేపీ అధికారంలోకి వచ్చింది**

**మోడీ, అమిత్ షా మతోన్మాదాన్ని నమ్ముకుంటే మన రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని నమ్ముకున్నారన్నారు**

**బీజేపీ అణిచివేతను అడుగడుగున ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ**

**ప్రజల భవిష్యత్తు తరాలు బాగుండాలంటే వచ్చే స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామా గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి**

**ఎల్బీ స్టేడియంలో సామాజిక న్యాయ సమరభేరి సభలో ప్రసంగించిన వరంగల్ ఎంపీ**




వరంగల్ జులై 4( నమస్తే ఉదయం బ్యూరో ):దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఒక్కటే శ్రీరామ రక్ష అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. బూటకపు గుజరాత్ మోడల్ ను చూపించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఎంపీ విమర్శించారు. ఇటీవల తాను అహ్మదాబాద్ లో ఏఐసీసీ మీటింగ్ కు హాజరయ్యానని అక్కడ అభివృద్ధి ఏమీ లేదన్నారు. బిజెపి, మోడీ, అమిత్ షా మతోన్మాదాన్ని నమ్ముకుంటే మన రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని నమ్ముకున్నారన్నారు. దేశంలోని ఆస్తులన్నీ బీజేపీ అప్పనంగా ఆదానికి కట్టబెడుతోందని ఆరోపించారు. దేశంలోని అన్ని వర్గాలని అణచివేస్తూ కార్పోరేట్ శక్తులకు ప్రోత్సాహిస్తోందని మండిపడ్డారు. దేశంలో బిజెపి పాలనలో అనేక రాష్ట్రాల్లో ముస్లిం, మైనార్టీ, క్రిస్టియన్ లు, మహిళలపై వివక్ష చూపుతూ అణిచివేతను ప్రదర్శిస్తుందన్నారు. అణిచివేతను అడుగడుగున ప్రశ్నిస్తుంది కేవలం ఒక్క రాహుల్ గాంధీ అని తెలియజేసారు. ప్రజల భవిష్యత్తు తరాలు బాగుండాలంటే వచ్చే స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామా గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రాహుల్ గాంధీ సైనికుల్లా కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఇలాగే మరింత కష్టపడి మన ప్రభుత్వాన్ని మన పార్టీని మరింత పటిష్టం చేయాలని కోరారు.

## అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ

# ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

**పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**

కూకట్‌పల్లి, జూలై 4 (నమస్తే ఉదయం) అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ రోడ్డు నంబర్ 4 బి బ్లాక్, 6%జ% బ్లాక్, 15 బి బ్లాక్, గ్రీన్ బెల్ట్ పార్క్ సైడ్ రోడ్డు నంబర్ 14 నుండి 21 వరకు, పాపిరెడ్డి నగర్ సెంటర్ రోడ్డు 14 నుండి 16 వరకు ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శ్రీధర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో పూర్తి చేయాలని వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యంకు తెలిపారు.సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్న అధికార సిబ్బందికి కాలనీ వాసులు, కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా అధికార సిబ్బంది ఒకరికి ఒకరు సహకరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వినోద్ కుమార్, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, హనుమంతు, కేశిరెడ్డి నరేందర్ రెడ్డి, అక్కిరెడ్డి దక్కృష్ణా రెడ్డి, మహేష్, నరసింహా, స్థానిక నేతలు పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733